# అంతస్రావీ వ్యవస్థ

1. శరీరంలోని 'రసాయన వార్తా వాహకాలు'?

ఎ) ఎంజైమ్‌లుబి) హార్మోన్లు

సి) విటమిన్లు డి) ప్రోటీన్లు

2. కింది వాటిలో సరైంది?

1) హార్మోన్లు ఒక కణజాలం నుంచి విడుదలై మరొక కణజాలంపై పనిచేస్తాయి.

2) హార్మోన్లు రక్తం ద్వారా రవాణా అవుతాయి

3) అంతస్రావీ గ్రంథులు హార్మోన్‌లను విడుదల చేస్తాయి

ఎ) 1 బి) 3 సి) 1, 3 డి) 1, 2, 3

3. వీటిలో అతి ఎక్కువ సంఖ్యలో హార్మోన్‌లను విడుదల చేసే గ్రంథి?

ఎ) కాలేయం బి) క్లోమం

సి) థైరాయిడ్ డి) పిట్యూటరీ

4. అంతస్రావీ వ్యవస్థ గురించి తెలిపే శాస్త్రం?

ఎ) క్రోనాలజీ బి) జెరంటాలజీ

సి) ఎండ్రోక్రైనాలజీ డి) ట్రైకాలజీ

5. క్షీర గ్రంథుల్లో క్షీరోత్పత్తిని ప్రేరేపించే హార్మోన్?

ఎ) ఆక్సిటోసిన్బి) ప్రోలాక్టిన్

సి) యాంటిడైయూరిక్ హార్మోన్

డి) ఇన్సులిన్

6. ఎముకలు ఆరోగ్యంగా పెరగడానికి తోడ్పడే హార్మోన్?

ఎ) ఆక్సిటోసిన్బి) గ్రోత్ హార్మోన్

సి) ప్రోలాక్టిన్ డి) ఎపినెఫ్రిన్

7. ఎముకలు ఆరోగ్యంగా ఎదగడానికి తోడ్పడే విటమిన్?

ఎ) బి బి) డి సి) $బి_1$ డి) కె

8. ఏ హార్మోన్ లోపం వల్ల డ్వార్ఫిజం (మరుగుజ్జుతనం) కలుగుతుంది?

ఎ) ఇన్సులిన్ బి) థైరాక్సిన్

సి) గ్రోత్ హార్మోన్ డి) ప్రోలాక్టిన్

9. అండం విడుదలను ఆపివేసే హార్మోన్?

ఎ) గ్రోత్ హార్మోన్ బి) ఇన్సులిన్

సి) ప్రోలాక్టిన్ డి) ప్రొజెస్టెరాన్

10. 'మాస్టర్ గ్రంథి' అంటే?

ఎ) కాలేయం బి) థైరాయిడ్

సి) పిట్యూటరీ డి) క్లోమం

11. హార్మోన్లు రసాయనికంగా?

ఎ) ప్రోటీన్లు

బి) అమైనో ఆమ్లాల ఉత్పాదితాలు

సి) స్టిరాయిడ్‌లు డి) పైవన్నీ

12. ప్రోలాక్టిన్ అనే హార్మోన్ ప్రధానంగా కింది అవయవాలపై ప్రభావాన్ని చూపుతుంది?

ఎ) ఎముకలు బి) కండరాలు

సి) కాలేయం డి) క్షీరగ్రంథులు

13. ప్రసవం తర్వాత క్షీర గ్రంథుల నుంచి క్షీరం విడుదల కావడాన్ని ప్రేరేపించే హార్మోన్?

ఎ) ప్రోలాక్టిన్ బి) ఆక్సిటోసిన్

సి) గ్రోత్ హార్మోన్ డి) ఇన్సులిన్

14. గ్రోత్ హార్మోన్ సాధారణ స్థాయి కంటే ఎక్కువ మోతాదులో విడుదల కావడం వల్ల పెద్దవారిలో కలిగే అవలక్షణం?

ఎ) డ్వార్ఫిజం బి) జైగాంటిజం

సి) ఆక్రోమెగాలి డి) అడిసన్స్ వ్యాధి

15. స్త్రీ బీజకోశాల్లో అండం ఉత్పత్తిని ప్రేరేపించే హార్మోన్?

ఎ) గ్రోత్ హార్మోన్

బి) ల్యూటినైజింగ్ హార్మోన్

సి) ఫాలికల్ స్టిమ్యులేటింగ్ హార్మోన్

డి) ఆక్సిటోసిన్

16. సంకరజాతి పశువులను అభివృద్ధి చేయడానికి తోడ్పడే హార్మోన్లు?

ఎ) గ్రోత్ హార్మోన్

బి) గొనాడో ట్రాపిక్ హార్మోన్

సి) ఇన్సులిన్ డి) ప్రోలాక్టిన్

17. ఏ గ్రంథిలో లోపం వల్ల అతిమూత్రవ్యాధి కలుగుతుంది?

ఎ) థైరాయిడ్ బి) పిట్యూటరీ

సి) క్లోమం డి) అడ్రినల్ గ్రంథి

18. శరీరంలో నీటి శాతాన్ని సమతాస్థితిలో ఉంచడానికి తోడ్పడే గ్రంథి?

ఎ) థైరాయిడ్ బి) పిట్యూటరీ

సి) క్లోమం డి) అడ్రినల్

**19. శరీరంలో నీటి శాతాన్ని సమతాస్థితిలో ఉంచడానికి తోడ్పడే మెదడులోని భాగం?**

ఎ) మెడుల్లా అబ్‌లాంగేటా

బి) హైపోథాలమస్

సి) అనుమస్తిష్కం డి) మస్తిష్కం

**20. శరీరంలో లవణాల శాతాన్ని సమతాస్థితిలో ఉంచడానికి తోడ్పడే గ్రంథి?**

ఎ) థైరాయిడ్ బి) పిట్యూటరీ

సి) అడ్రినల్ డి) పారా థైరాయిడ్

**21. మానసికాభివృద్ధిని ప్రభావితం చేసే హార్మోన్?**

ఎ) ఇన్సులిన్ బి) థైరాక్సిన్

సి) పారాథార్మోన్ డి) అడ్రినలిన్

**22. ఆర్టిఫీషియల్ ఇన్‌సెమినేషన్ అంటే?**

ఎ) కృత్రిమ శుక్రకణాల ఉత్పత్తి

బి) కృత్రిమ అండాల ఉత్పత్తి

సి) కృత్రిమ గర్భధారణ డి) పైవేవీ కావు

**23. 'సూపర్ ఓవ్యులేషన్' కోసం ఉపయోగించే హార్మోన్?**

ఎ) గ్రోత్ హార్మోన్

బి) గొనాడో ట్రాపిక్ హార్మోన్

సి) ప్రోలాక్టిన్ డి) ఆక్సిటోసిన్

**24. సులభ ప్రసవానికి ఉపయోగించే హార్మోన్?**

ఎ) ఆక్సిటోసిన్బి) ప్రోలాక్టిన్

సి) థైరాక్సిన్ డి) పారాథార్మోన్

**25. కృత్రిమ గర్భధారణకు ఉపయోగించే శుక్ర కణాలను ఎందులో నిల్వ ఉంచుతారు?**

ఎ) ద్రవ వాయువు

బి) ద్రవ కార్బన్ డై ఆక్సైడ్

సి) ద్రవ నైట్రోజన్ డి) ద్రవ హైడ్రోజన్

**26. అయోడిన్ పరీక్షతో వేటిని గుర్తించొచ్చు?**

ఎ) పిండి పదార్థాలు బి) ప్రోటీన్లు

సి) కొవ్వులు డి) విటమిన్లు

**27. శరీరంలో ఆధార జీవక్రియా రేటును నియంత్రించే హార్మోన్?**

SAKSHI

ఎ) పారాథార్మోన్ బి) అడ్రినలిన్

సి) థైరాక్సిన్ డి) ఇన్సులిన్

28. అయోడిన్‌కు సంబంధించి సరైంది?

1) సముద్ర శైవలాల్లో సమృద్ధిగా లభిస్తుంది

2) నీలి రంగులో ఉంటుంది

3) మానసిక అభివృద్ధికి తోడ్పడుతుంది

ఎ) 1 బి) 3 సి) 1, 2 డి) 1, 2, 3

29. 'సామాన్య గాయిటర్' వ్యాధి ఏ అవయవానికి చెందింది?

ఎ) మెదడు బి) థైరాయిడ్ గ్రంథి

సి) కాలేయం డి) ఎముకలు

30. ఏ హార్మోన్ లోపం వల్ల చిన్నపిల్లల్లో బుద్ధి మాంద్యత కలుగుతుంది?

ఎ) పారాథార్మోన్ బి) గ్రోత్ హార్మోన్

సి) థైరాక్సిన్ డి) కాల్సిటోనిన్

31. థైరాయిడ్ స్టిమ్యులేటింగ్ హార్మోన్‌ను ఉత్పత్తి చేసే గ్రంథి?

ఎ) థైరాయిడ్ బి) పిట్యూటరీ

సి) కాలేయం డి) పారా థైరాయిడ్

32. శరీరంలోని అతిచిన్న గ్రంథి?

ఎ) కాలేయం బి) పారా థైరాయిడ్

సి) పిట్యూటరీ డి) క్లోమం

33. ఏ హార్మోన్ లోపం వల్ల చిన్నపిల్లల్లో క్రెటినిజం కలుగుతుంది?

ఎ) గ్రోత్ హార్మోన్ బి) థైరాక్సిన్

సి) పారాథార్మోన్ డి) అడ్రినలిన్

34. రక్తంలో కాల్షియం, ఫాస్ఫరస్‌లను సమతాస్థితి లో ఉంచే గ్రంథి?

ఎ) థైరాయిడ్ బి) పారా థైరాయిడ్

సి) అడ్రినలిన్ డి) క్లోమం

35. చిన్నపిల్లల్లో మాత్రమే క్రియాత్మకంగా కన్పించే అంతస్రావీ గ్రంథి?

ఎ) థైరాయిడ్ బి) పారాథైరాయిడ్

సి) థైమస్ డి) అడ్రినల్

36. లాంగర్‌హాన్స్ పుటికలు ఉండే అవయవం?

ఎ) కాలేయం బి) క్లోమం

సి) కండరాలు డి) మెదడు

37. లాంగర్‌హాన్స్ పుటికలకు సంబంధించి సరైంది?

1) క్లోమంలో ఉంటాయి

2) ఇన్సులిన్‌ను విడుదల చేస్తాయి

3) గ్లూకగాన్‌ను విడుదల చేస్తాయి

ఎ) 1 బి) 2 సి) 2, 3 డి) 1, 2, 3

38. సంయుక్త గ్రంథిగా దేన్ని పిలుస్తారు?

ఎ) కాలేయం బి) క్లోమం

సి) మూత్రపిండం డి) పిట్యూటరీ గ్రంథి

39. గర్భనిరోధక మాత్రల్లో ఉండే హార్మోన్?

ఎ) గ్రోత్ హార్మోన్ బి) ప్రోలాక్టిన్

సి) ప్రొజెస్టిరాన్ డి) టెస్టోస్టిరాన్

40. రక్తంలో గ్లూకోస్ స్థాయి సాధారణ స్థాయి కంటే తక్కువైనప్పుడు విడుదలయ్యే హార్మోన్?

ఎ) గ్లూకగాన్ బి) ఇన్సులిన్

సి) గ్రోత్ హార్మోన్ డి) థైరాక్సిన్

41. రక్తంలో గ్లూకోస్ సాధారణ స్థాయి కంటే ఎక్కువైనప్పుడు విడుదలయ్యే హార్మోన్?

ఎ) గ్లూకగాన్ బి) ఇన్సులిన్

సి) అడ్రినలిన్ డి) గ్రోత్ హార్మోన్

42. ఇన్సులిన్ లోపం వల్ల కలిగే వ్యాధి?

ఎ) డయాబిటిస్ ఇన్సిపిడస్

బి) డయాబిటిస్ మిల్లిటస్

సి) అడిసన్స్ డి) కుషింగ్స్

43. వీటిలో అత్యవసర హార్మోన్‌గా పరిగణించేది?

ఎ) గ్రోత్ హార్మోన్ బి) ఇన్సులిన్

సి) అడ్రినలిన్ డి) నార్ అడ్రినలిన్

44. ఏ హార్మోన్‌లను కీళ్ల నొప్పులకు మందులుగా ఉపయోగిస్తారు?

ఎ) గ్లూకోకార్టికాయిడ్‌లు బి) అడ్రినలిన్ సి) గ్రోత్ హార్మోన్ డి) ఇన్సులిన్

45. పశువుల్లో పాల ఉత్పత్తిని పెంచడానికి ఉపయోగిస్తున్న హార్మోన్?

ఎ) గ్రోత్ హార్మోన్ బి) ఇన్సులిన్ సి) అడ్రినలిన్ డి) గొనాడోట్రోపిక్

46. లైంగిక హార్మోన్‌లను విడుదల చేసే గ్రంథి?

ఎ) పిట్యూటరీ బి) థైరాయిడ్ సి) అడ్రినల్ డి) క్లోమం

47. మానసిక ఉద్వేగాలు కలిగే సమయంలో విడుదలయ్యే హార్మోన్?

ఎ) అడ్రినలిన్ బి) ఇన్సులిన్ సి) గ్రోత్ హార్మోన్ డి) థైరాక్సిన్

48. కింది వాటిలో అంతస్రావీ గ్రంథిగా పనిచేసేది?

1) పిట్యూటరీ 2) ముష్కం 3) జరాయువు

ఎ) 1 బి) 1, 2 సి) 1, 3 డి) 1, 2, 3

49. ముష్కాల నుంచి విడుదలయ్యే హార్మోన్?

ఎ) ప్రొజెస్టిరాన్ బి) టెస్టోస్టిరాన్ సి) ప్రోలాక్టిన్డి) ఆక్సిటోసిన్

50. అండాశయం నుంచి విడుదలయ్యే హార్మోన్?

ఎ) ప్రొజెస్టిరాన్ బి) టెస్టోస్టిరాన్ సి) ప్రోలాక్టిన్డి) ఆక్సిటోసిన్

51. ఏ హార్మోన్ లోపం వల్ల స్థూలకాయత్వం, త్వరగా అలసిపోయే లక్షణాలు కలుగుతాయి?

ఎ) గ్రోత్ హార్మోన్ బి) థైరాక్సిన్ సి) అడ్రినలిన్ డి) ప్రోలాక్టిన్

52. చర్మానికి రంగును కలుగజేసే వర్ణకం?

ఎ) మెలనిన్ బి) కెరాటిన్ సి) ఫైబ్రినోజన్ డి) కెసిన్

53. చర్మం రంగును నిర్ణయించేవి?

1) జన్యువులు 2) హార్మోన్లు 3) ఆహారం

ఎ) 1 బి) 1, 2 సి) 1, 3 డి) 1, 2, 3

54. రక్తంలో గ్లూకోస్ సాధారణ స్థాయి కంటే ఎక్కు వైనప్పుడు అది ఏ రూపంలోకి మారుతుంది?

ఎ) సుక్రోస్ బి) ఫ్రక్టోస్ సి) గ్లైకోజన్ డి) రైబోస్

55. చర్మాన్ని అతినీలలోహిత కిరణాల నుంచి కాపాడేది?

ఎ) కెరాటిన్ బి) మెలనిన్ సి) కొల్లాజిన్ డి) విటమిన్-డి

SAKSHI

**సమాధానాలు**

| | | | | |
|---|---|---|---|---|
| 1 బి | 2 డి | 3 డి | 4 సి | 5 బి |
| 6 బి | 7 బి | 8 సి | 9 డి | 10 సి |
| 11 డి | 12 డి | 13 బి | 14 సి | 15 సి |
| 16 బి | 17 డి | 18 బి | 19 బి | 20 సి |
| 21 బి | 22 సి | 23 బి | 24 ఎ | 25 సి |
| 26 ఎ | 27 సి | 28 డి | 29 బి | 30 సి |
| 31 బి | 32 సి | 33 బి | 34 బి | 35 సి |
| 36 బి | 37 డి | 38 బి | 39 సి | 40 ఎ |
| 41 బి | 42 బి | 43 సి | 44 ఎ | 45 ఎ |
| 46 సి | 47 ఎ | 48 డి | 49 బి | 50 ఎ |
| 51 బి | 52 ఎ | 53 బి | 54 సి | 55 బి |